

2లో

## ఎంపీడీవో పై కేసు నమోదు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 26 శనివారం సంపుటి : 29 సంచిక : 171

# పేదరికం లేని సమాజమే లక్ష్యం : సీఎం చంద్రబాబు







అగ్ని న్యూస్,ఒంగోలు (జులై 25): పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పి 4 కార్యక్రమాన్ని తీసుకు రావడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం అమరావతి లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులతో వర్చువల్ గా సమావేశమై పీ4 కార్యక్రమం పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఐ యాం ఏ మార్గదర్శి క్యాప్షన్ తో పీ 4 లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాల సాధికారతే ప్రభుత్వం లక్ష్యమన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసివచ్చి పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా జిల్లా కలెక్టర్లు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్టు 10 లోపు పూర్తిచేయాలి. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలి"అని ముఖ్యమంత్రి ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలోమమేకం చేయాలని, కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి 2లో

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి



అగ్ని న్యూస్,గిద్దలూరు (జులై 25): పట్టణంలోని యస్. సి, బీసీ బాలికల, ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహాలను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గతంలో తనిఖీ చేసినప్పుడు గుర్తించిన వసతి గృహంలోని లోపాలను వసతి గృహం అధికారులు సరిచేసుకొని వసతి గృహాలను ఆధునికరించినందుకు జడ్జి సంతోషించారు. బీ.సి బాలికల వసతి గృహంలో ఇంకుడు గుంతలు లేనందువల్ల వాన నీరు నిలిచిపోవడాన్ని గుర్తించిన జడ్జి సరిచేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్.సి. గర్ల్స్ హాస్టల్ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎన్. అమ్మాజీ ,బి.సి గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పార్వతి బాయ్, విద్యార్థులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

### స్కిల్ డెవలప్మెంట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు

## భూమి కేటాయించండి


2లో

– ఎమ్మెల్యే తాటిపర్తి ని కోరిన మాలల ఐక్య వేదిక

## ఎంపీడీవో పై కేసు నమోదు

**మొదటి పేజీ తరువాయి ....**

అగ్ని న్యూస్, మార్కాపురం ( జులై 25): తర్లుపాడు ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, మహిళ సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు విమర్శలు వచ్చాయి. గురువారం రాత్రి కార్యాలయంలో పనిచేసే ఓ మహిళ తనను లైంగిక వేధింపులకు గురి చేసినట్లు పోలీసులను ఆశ్రయించింది. విచారించిన పోలీసులు ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ పై కేసు నమోదు చేశారు.జరిగిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .

## పేదరికం లేని సమాజమే లక్ష్యం : సీఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి ....**

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, డిఆర్ఓ శ్రీ చిన ఓబులేసు ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, వరకుమార్, సిపిఓ స్వరూప రాణి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, డిఆర్డీఏ, డ్వామా పిడి లు నారాయణ, జోసెఫ్ కుమార్, డిడి మైన్స్ రాజశేఖర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు భూమి కేటాయించండి

**మొదటి పేజీ తరువాయి ....**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జూలై 25): మాలల ఐక్య వేదిక నియోజకవర్గ కమిటీ వారు స్థానిక శాసన సభ్యులు తాటిపర్తి చంద్ర శేఖర్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ , బీసీలకు స్కిల్ డెవలప్మెంట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు 2 ఎకరాలు భూమి కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలి అని కోరారు.ఎంతో మంది చదువుకొని నిరుద్యోగులుగా ఉండి కూలీ పనులకు వెళుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. నిరుద్యోగులు అయిన పేదవాళ్ళకి మన నియోజకవర్గం హెడ్ క్వార్టర్ నందు, స్కిల్ డెవలప్మెంట్ అంబేద్కర్ ఫ్రీ కోచింగ్ సెంటర్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక నుండి ఎలిసెల కోటేశ్వర రావు, అధ్యక్షులు, బొందలపాటి వెంగల్ రావు సెక్రెటరీ,పాటిబండ్ల చెన్నారావు సభ్యులు,తప్పెట్ల కోటేశ్వరరావు సభ్యులు దిశ పేపర్ జర్నలిస్ట్, మెండెం లక్ష్మయ్య, ట్రెజరర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## మహిళల ఆర్థికాభివృద్ధికి ఉచిత కుట్టు శిక్షణ



అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 25): మార్కాపురంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలు, యువత భవిష్యత్ కు భరోసా కల్పించే క్రమంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ఉత్సాహంగా సాగుతున్నాయి. మహిళలు,యువతులు ఆర్థికంగా వారి కాళ్లమీద వాళ్ళ నిలబడి కుటుంబాన్ని పోషించు కోవడం తో పాటు వారిలో మనో ధైర్యానికి దోహద పడుతున్నాయి.అందులో భాగంగా ప్రభుత్వం జిల్లాలోని ప్రతి కేంద్రంలోనూ ఏర్పాటు చేశారు.మార్కాపురం మండల కేంద్రంలోని పరిపాలనా భవనంలో అధికారులతో కలసి ప్రారంభించారు.అప్పటి నుంచి నేటి ఈ భవనంలోనే 30 రోజులుపాటు ట్రైనర్ కే మాధవి ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుంది.శిక్షణ తీసుకున్న వారికి కుట్టు మిషన్లు అందించనున్నట్లు తెలిపారు. బిసి యువత ఎంతో ఉత్సాహంగా వచ్చి కుట్టు శిక్షణను నేర్చుకుం టున్నట్లు అధికారులు తెలిపారు. చక్కగా శిక్షణ కేంద్రంలో కుట్టును నేర్చుకుంటున్న మహిళలు రింగులు కుట్టు చేయడం, హుక్కులు, గుండీలు వేయడం తదితర వాటిని నేర్పుతున్నట్లు తెలిపారు.వీరికి అవసరమైన సామగ్రిని ప్రభుత్వమే సమకూర్చుతుంది. శిక్షణ అనంతరం వారు సొంతంగా గ్రామాల్లో ఉపాధిని పొందుతూ మరికొందరికి శిక్షణ ఇచ్చుకోవచ్చని తెలిపారు.

## గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై శిక్షణ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జులై 25): పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవర యదిద్య మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అధికంగా జ్వరాలు , విరోచనాలు, జలుబు, దగ్గు, కండ్లకలక. చర్మ వ్యాధులు వంటి అనేక రకాల సీజనల్ ఇన్ఫెక్షన్లకు లోనవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నితమైన వర్గాలు ఈ వ్యాధులకు తేలికగా గురవుతారని పేర్కొన్నారు. వీటిపై గ్రామీణ వైద్యులు పూర్తి అవగాహనతో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సమర్ధవంతంగా చికిత్సలు అందించాలని సూచించారు. చిన్న జ్ఞానంతో,అనుభవం లేకుండా మందులు. ఇవ్వడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి గ్రామీణ వైద్యుడు తన పరిధిలో మాత్రమే చికిత్సలు, అందించాలని తెలిపారు. అవసరమైతే తక్షణమే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలకు రోగులను పంపించాలని సూచించారు. నిర్దిష్ట మార్గదర్శకాలు పాటిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామీణ వైద్యులు ఒక నిబద్ధతతో ముందుకు రావాలని చెప్పారు. శిక్షణ అనంతరం గ్రామీణ వైద్యులకు ఓరియంటేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు డాక్టర్ దేవర యదిద్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ వలీ సాహెబ్,అధ్యక్షుడు పి జాషువా , ప్రధాన కార్యదర్శి టి మస్తాన్ రెడ్డి, కోశాధికారి పి ఇస్మాయిల్ ఖాన్ తోపాటు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



అగ్ని న్యూస్,తర్లుపాడు (జులై 25): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గతంలో హాస్పటల్లో అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి స్వయంగా వారి ఇంటికి వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.సీఎం సహాయనిది చెక్కులు పొందిన వారిలో తర్లుపాడు గ్రామానికి చెందిన బొప్పరాజు లింగమ్మ కు 65,000 రూపాయలు,తర్లుపాడు గ్రామానికి చెందిన బి.వెంకట లక్ష్మమ్మ కు 42,324 రూపాయలు, రాగసముద్రం గ్రామానికి చెందిన సంపతి చిన్న రాజయ్య కు 40,392 రూపాయలు, చెన్నారెడ్డి పల్లిగ్రామానికి చెందిన కోటపాటి జ్యోతి అంజలి కి 41,222 రూపాయలు,మొత్తంగా నలుగురికి 1,88,938 రూపాయలు అందించడం జరిగింది.

## షర్మిలమ్మ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న యువ పారిశ్రామిక వేత్త దాసరి



అగ్నిన్యూస్,చీమకుర్తి(జూలై25): చీమకుర్తి పట్టణానికి చెందిన యువ పారిశ్రామిక వేత్త వివిధ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే సంఘ సేవకులు దాసరి నారాయణ శుక్రవారం విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవనంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో ఏ.పీ.సి.సి చీఫ్ వై. ఎస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి నారాయణ తో మాట్లాడుతూ మీలాంటి యువకులకు కాంగ్రెస్ పార్టీలో ఉజ్వల భవిష్యత్ ఉందని మీరు మీలాంటి యువకులు అందరిని సమీకరించి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని ఆమె కోరారు.దాసరి నారాయణ షర్మిలమ్మతో మాట్లాడుతూ ఈ దేశంలో ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ మాత్రమే! శరణ్యం అని భావించి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నమ్మి మీ నాయకత్వాన్ని బలపరచడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తనకు పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన చిత్తశుద్ధితో పని చేస్తానని షర్మిలమ్మ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల సంఘ అధ్యక్షులు (కె. కె.సి), దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ కైపు వెంకట కృష్ణరెడ్డి, రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన పార్టీ ఇరిగినేని వెంకట నరసయ్య, రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ఉపాధ్యకులు చందు నాయక్, మైనార్టీ నాయకులు రఫీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై25): ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో జరగే సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య కోరారు.శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ సీపీఐ పేదల పార్టీ అని అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం కార్మికుల, పేదల అభివృద్ధి కోసం పార్టీ కృషి చేస్తుందని ఆయన వివరించారు. అనంతరం మహాసభలను విజయవంతం చేయాలని పట్టణంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, కె.గురవయ్య, ఎస్కే దస్తగిరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




అగ్నిన్యూస్,త్రిపురాంతకం(జులై25): మండలంలోని గణపవరం గ్రామంలోని గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు,రోడ్డు ప్రమాదాలపై విద్యార్థిని విద్యార్థులకు సబ్ ఇన్స్పెక్టర్ శివ బసవరాజు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శివ బసవరాజు మాట్లాడుతూ డ్రగ్స్, గుట్కాలు, సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, గుట్కా లాంటి మత్తు పదార్థాలు ప్రమాదకరమని యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని అదే సమయంలో సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు ఓటీపీలు వివరాలు ఎవరికీ చెప్పొద్దనీ, ఆశ చూపిస్తే వాటి ఆకర్షితులు కావద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతె వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేయాలని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దు అన్నారు. మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని, ఆడపిల్లల పట్ల సత్ ప్రవర్తనతో మెలగాలని, క్లాస్ రూమ్ లో లాబ్ రూముల్లో ఆడపిల్లల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారు పోక్సో చట్టం కింద శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు చెడు అలవాట్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మీ జీవితాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దు కోవాలని, మంచి ఉన్నత స్థాయి చదువులు చదువుకోవాలని ఆశిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చినారికట్ల జంక్షన్ వద్ద రోడ్ ప్రమాదం




అగ్ని న్యూస్,కొనకనమిట్ల (జూలై 25): మండలం లోని చిన్నారికట్ల జంక్షన్ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం, సిఎంఎస్ వాహనంను ఢీకొంది. ఈ సంఘటన లో సిఎంఎస్ వాహనం క్రిందకు వెళ్లిన బైక్ నుజ్జు నుజ్జు అయింది.ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సోము సుబ్బారెడ్డి (60),సోము సుశీల(47) లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని వెంటనే 108 ద్వారా పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని ఒంగోలుకు తరలించారు.

## పెద్దారవీడు లో సు పరిపాలలో తొలి అడుగు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (జూలై 25): మండల కేంద్రము పెద్దారవీడు లో సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించి , ఏడాది పాలన గురించి వివరించారు. యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఏరిక్సిన్ బాబు నాయకత్వంలో, గొట్టం రామ నారాయణ రెడ్డీ ఆధ్వర్యములో పెద్దారవీడు మండలం,పెద్దారవీడు గ్రామములోని ఎస్సీ కాలనీలో 258,259 బూత్‌లలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించి,ఇంటింటికి తిరిగి సంక్షేమము, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందచేయడం జరిగింది. అందరూ సంతోషాన్ని వెలిబుచ్చడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## నేడు ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

– భారీగా తరలి రండి...

మెట్టు శ్రీనివాసరెడ్డి

అగ్ని న్యూస్, పెద్దారవీడు(జూలై 25): దోర్నాల పట్టణంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సభాధ్యక్షతన స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం నేటి ఉదయం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి , డోలా శ్రీ బాలవీరాజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ , ఎంపీ మాగుంట శ్రీనివాసల రెడ్డి , ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ , కందుల నారాయణ రెడ్డి , ముత్తుముల అశోక్ రెడ్డి ఉగ్ర నరసింహ రెడ్డి , ఇంటూరి నాగేశ్వరరావు, బివి ఎన్ విజయ్ కుమార్ , ఏలూరి సాంబశివ రావు, మద్దులూరి మాలకొండయ్య , దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి , రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ , మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , అగ్రికల్చర్, మైనింగ్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి , పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ముఖ్య నేతలు పాల్గొంటారని తెలిపారు. పెద్దారవీడు మండలం లోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి కోరారు.

## రోడ్ ప్రమాదం లో ముగ్గురికి గాయాలు





అగ్ని న్యూస్,పొదిలి(జూలై 25): మండలం లోని మాదిరెడ్డి పాలెం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న బైక్ స్కూటీ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు కొనకనమిట్ల మండలం మునగపాడు, కొనకనమిట్ల వాస్తవ్యులు గా గుర్తించారు. వీరిని 108 లో పొదిలి ప్రభుత్వ వైద్య శాల కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# జవహర్ నవోదయ సీటు సాధించిన వాసవి విద్యార్థి



అగ్ని న్యూస్,మార్కాపురం (జూలై 25): పట్టణంలోని వాసవి విధ్యానికేతన్ విధ్యార్థి ప్రభంజనం సృష్టించాడు. రంగయ్య,రంజిత్ ల నేతృత్వంలో, ఉపాధ్యాయ. ఉపాధ్యాయుని ల సారధ్యంలో సాయి వెంకట నిఖిర్ అనే విద్యార్థి జవహర్ నివోదయ సీటు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా కె.రంగయ్య మాట్లాడుతు " కృషి చేస్తే ఎంతటి పని అయిన సాధించవచ్చని. "కష్టేఫలి" అని కొనియాడారు. ముఖ్యంగా ఈ సీటు చాలా కీలకమైనది అని ప్రస్తావిస్తు, కేవలం '7' సీట్లు ఉన్నాయి, అందురో కూడా అర్బన్ కు సంబందించి '7' సీట్లు కేటాయించడం జరిగింది. ఓపెన్ కేటగిరీ కింద సీటు రావడం పట్ల అభినందనలు తెలిపారు.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1 : ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
6వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
ఆన్‌లైన్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చివరి తేది : 29 జులై 2025
పరీక్ష తేది : 13 డిసెంబర్ 2025
క్లాసులు ప్రారంభం
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022

SR INFRA
ANANDINI APARTMENTS
గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి



3BHK & 2BHK
FLATS FOR SALE
Lakshmi Chennakesava Nagar,
Opp. Eswaramma Temple,
SBI Main Branch Backside, MARKAPUR.
CALL NOW
PERAM SURESH 83283 67911
RAMADUGU RAMESH 94402 48470
YELUGURI PRASAD 99859 70863

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ
60 ఎకరాల విస్తీర్ణంలో
కేవలం 746/- కే గజం
V GROW DEVELOPERS
సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు
సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ